క్లుప్తంగా

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



మాట్లాడుతున్న జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి

పుట్టపర్తి: ఈ ఏడాది వర్షాభావంతో పంట నష్టం జరిగింది. పంటలు నష్టపోయిన రైతుందరికీ న్యాయం చేస్తామని జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అన్నారు. శుక్రవారం బుక్కపట్నం ఏఓ కార్యాలయంలో మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రమణారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్‌లో దెబ్బతిన్న వేరుశనగ, కంది, రాగి, ఆముదం, మొక్కజొన్న తదితర పంటలకు పంటల బీమా వర్తిస్తుందన్నారు. పంటలు వేసి నమోదు చేసుకున్న ప్రతి రైతుకు పరిహారం అందిస్తామన్నారు. రబీలో పంటల సాగు వివరాలను సిబ్బంది నమోదు చేయాలన్నారు. ఈ ఏడాది వర్షాభావంతో బుక్కపట్నాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ సతీష్, ఏఈఓ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

రంగనాయకస్వామి ఆలయ కమిటీ ఏర్పాటు



కుంటిమద్దిలో రంగనాయక స్వామి ఆలయ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

రామగిరి: కుంటిమద్ది గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు రంగనాయక స్వామి ఆలయ కమిటీని ఎన్నుకున్నట్లు జెడ్పీటీసీ నాగార్జున, సర్పంచ్ నరేంద్ర శుక్రవారం తెలిపారు. గ్రామంలో పురాతన ఆంజనేయస్వామి (రంగ నాయకస్వామి) ఆలయాన్ని దేవదాయశాఖ పరిధిలోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా రంగారెడ్డి, సభ్యులుగా మందా ఓబుళమ్మ, నాగరత్నమ్మ, బెస్త రామాంజి, వెంకటేష్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీతోనే ఆలయాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాయకులు రమేష్, మందా ఓబులేష్, రామకృష్ణారెడ్డి, నారాయణస్వామి, నాగభూషణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కంట్రోలర్



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఆర్టీసీ కంట్రోలర్ ఉత్తన్న

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేసి నిజాయితీ చాటుకున్నారు ఆర్టీసీ కంట్రోలర్ ఉత్తన్న. వివరాలు.. పులివెందులకు చెందిన మధు గురువారం రాత్రి కదిరి ఆర్టీసీ బస్టాండ్‌లో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. అటుగా వెళ్లిన ఆర్టీసీ కంట్రోలర్ సెల్‌ఫోన్‌ను గమనించారు. వెంటనే స్వాధీనం చేసుకుని, వివరాలు ఆరా తీశారు. అనంతరం మధును ఆర్టీసీ బస్టాండ్ వద్దకు పిలిపించి, సెల్‌ఫోన్ అప్పగించారు. నిజాయితీ చాటుకున్న కంట్రోలర్‌ను ప్రయాణికులు అభినందించారు.

ఆర్థికసాయం అందజేత

కదిరి అర్బన్: మండల పరిధిలోని సున్నపుగుట్ట తండాలో ఇటీవల అనారోగ్యంతో దేవీబాయి అనే మహిళ మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.బత్తల హరిప్రసాద్ శుక్రవారం రూ.15 వేల ఆర్థికసాయం చేశారు. ఈ మొత్తాన్ని ఆయన తండ్రి, మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ చేతుల మీదుగా అందజేయించారు.

మండలాభివృద్ధికి కృషి



మట్లాడుతున్న ఎంపీపీ వైవీ కౌసల్య

తనకల్లు: అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలాభివృద్ధికి పాటుపడుదామని ఎంపీపీ వైవీ కౌసల్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి సహకారంతో మండలంలో రూ.కోట్ల వ్యయంతో పలు గ్రామాలకు తారురోడ్డు వేయించామని తెలిపారు. మండల కేంద్రంలో ఇష్టారాజ్యంగా రోడ్లను ఆక్రమిస్తున్నారన్నారు. వెంటనే రోడ్డు ఆక్రమణలను తొలగించాలని కోరారు. కొక్కంటి క్రాస్‌లో ఎలాంటి అర్హతలు లేకపోయినా హెల్త్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారని, ప్రభుత్వ వైద్యులు అక్రమ ల్యాబ్‌లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తనకల్లు మండలాన్ని కరువుగా మండలంగా ప్రకటించాలని తీర్మానం చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ గెలిపించుకుందాం



ధర్మవరంలో పథకాల బ్రోచర్లు విడుదల చేస్తున్న వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్



ధర్మవరం మండలం ధర్మపురిలో గృహసారథులకు కిట్లను పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి



ముదిగుబ్బ మండలం తప్పెటవారిపల్లిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

- ఇంటింటికీ తిరుగుతూ పథకాలను వివరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు
- కొనసాగుతున్న 'వై ఏపీ నీడ్స్ జగన్'

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని ధర్మపురి సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు «వై ఏపీ నీడ్స్ జగన్» కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. అదే విధంగా కార్యక్రమానికి సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, వైస్ ఎంపీపీ రావులచెరువు ప్రతాప్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నులక రామయ్య, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ సాయి ప్రసన్న, ఎంపీటీసీ అచ్చమ్మ, మండల సీనియర్ అసిస్టెంట్ శంకర్‌రెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: సీఎం జగన్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్ తెలిపారు. పట్టణంలోని 19, 20 వార్డుల్లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో నవరత్నాల్లోని పథకాలను అందించారన్నారు. ఇళ్లు లేని నిరుపేదలు ఉండకూడదనే ఉద్దేశంతో జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. జగన్‌ను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని వివరించారు. అనంతరం వార్డులో చేసిన అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కేశగాళ్ళ రామలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉడుముల రాము, కత్తె పెద్దన్న, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

తప్పెటవారిపల్లిలో..

ముదిగుబ్బ: మండల పరిధిలోని తప్పెటవారిపల్లిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలతో రాష్ట్ర ప్రజలందరికి మంచి జరిగిందన్నారు. ఈ పథకాలను ప్రజలకు వివరించి ప్రజల మద్దతు కోరుతామన్నారు. అనంతరం పార్టీజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ భాస్కర్, నాయకులు పెరుగు మధు, వెంగముణి, సేవే నాయక్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే పేదల సంక్షేమం

కనగానపల్లి: పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ముక్తాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సచివాలయం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ముక్తాపురం సచివాలయ పరిధిలోని 1,256 మందికి సుమారు రూ.42.52 కోట్లు అందిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, వలంటీర్లు గ్రామంలో ర్యాలీగా వెళ్లి నూతన సచివాలయ భవనం వద్ద వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యమ్మ భర్త నాగముని, సర్పంచ్ ఓబిరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, వెంకటనారాయణరెడ్డి, నరసింహమూర్తి, రవీంద్రారెడ్డి, నాగిరెడ్డి, వెంకటరాముడు, గోపాల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్ని వర్గాలకూ న్యాయం

రామగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతోందని ఎంపీపీ మీనుగ నాగమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పేరూరు-2 సచివాలయం (దుబ్బార్లపల్లి)లో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వారు మాట్లాడారు. గత టీడీపీ పాలనలో రాక్షస పాలన కొనసాగేదన్నారు. కనీసం బడుగు, బలహీన వర్గాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక పార్టీలకతీతంగా అందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అంతకుముందు పార్టీ జెండా ఎగురవేసి, ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు మీనుగ నాగరాజు, రాజేష్, రామ్మూర్తి, వెంకటరెడ్డి, మారుతీరెడ్డి, మొండెప్ప, జయచంద్ర, మారెన్న, మచ్చన్న, ముత్యాలు, నాగరాజు, నారాయణ, ఓబలేస్, పెదయ్య, లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కనగానపల్లి మండలం ముక్తాపురంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



రామగిరి: పేరూరు-2 (దుబ్బార్లపల్లి)లో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

తనకల్లు: మండల పరిధిలోని కోటూరు, పరాకువాండ్లపల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన రూ.20 లక్షల నిధులతో తనకల్లు-1 సచివాలయంలోని తనకల్లు, కోటూరు, పరాకువాండ్లపల్లి, బత్తినవారిపల్లిలో సీసీ రోడ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ విభాగం జిల్లా నాయకుడు బీఎస్ తబ్రేజ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్, నాయకులు బీఎస్ నిజాం, హేమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోండి



ధర్నా చేస్తున్న కార్మికులు

పుట్టపర్తి టౌన్: స్థానిక ఆర్టీసీ డిపోలో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న కార్మికులను వేధిస్తున్న సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్‌ఎమ్‌యూఏ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పుట్టపర్తి డిపో ఎదుట గేట్ మీట్ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుట్టపర్తి డిపోలో పనిచేస్తున్న కండక్టర్, డ్రైవర్లు, ఇతర ఉద్యోగులకు అక్రమంగా డ్యూటీలు వేస్తున్నారన్నారు. మహిళా ఉద్యోగులను హింసిస్తున్నారని ఆరోపించారు. తీర్థయాత్రలు, శుభకార్యాలకు అద్దె బస్సులు తీసుకొన్న వారికి రశీదులు ఇవ్వకుండా అవకతవకలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌పై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణ, జోనల్ ప్రెసిడెంట్ శంకర్ రీజినల్ కార్యదర్శి షబ్బీర్, రీజినల్ చైర్మన్ ముత్యాలప్ప, గ్యారేజ్ నాయకులు శివశంకర్, గయాజ్, ఈశ్వరప్ప, నారాయణ, విజయలక్ష్మి, ప్రేమ్ కుమార్, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు



ముత్యాలచెరువులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి అర్బన్: మండల పరిధిలోని ముత్యాలచెరువులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వెల్నెస్ సెంటర్లను శుక్రవారం ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయ వ్యవస్థతో పేదలకు సంక్షేమ పథకాలు సత్వరం అందుతున్నాయన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మరొక్కసారి ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించుకుని మరిన్ని సంక్షేమ పథకాలు సాధించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, కౌన్సిలర్ కృపాకర్‌రెడ్డి, సర్పంచ్ శుఖలేఖ విశ్వనాథ్, మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు మధుసూదన్ రెడ్డి, మణికంఠనాయక్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండల పరిధిలోని సున్నపుగుట్టతండాలో ఇటీవల అనారోగ్యంతో దేవీబాయి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.

గుండెపోటుతో రిపోర్టర్ మృతి

కదిరి టౌన్: పట్టణంలోని వలీసాబ్ రోడ్డులో నివాసం ఉంటున్న ఓ చానల్ రిపోర్టర్ ఇర్ఫాన్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కౌన్సిలర్ కురగాయల ఇస్మాయిల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



చీమలనాగేపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: గ్రామంలో తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు, కొత్తగా నిర్మించుకునేందుకు ఇళ్లు మంజూరు చేయాలని పలువురు మహిళలు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కోరారు. శుక్రవారం మండలంలోని చీమలనాగేపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గవిరెడ్డి అరవిందరెడ్డి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో గ్రామానికి చెందిన పలువురు మహిళల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి అన్ని పథకాలు సక్రమంగానే అందుతున్నాయని మహిళలు ఎమ్మెల్యేకు వివరించారు. అయితే తాము గ్రామ సమీపంలో కొండగుట్టల్లో భూమిని చదును చేసుకున్నామని వాటికి పట్టాలు ఇప్పించాలని కోరారు. త్వరలో ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమం చేపడుతుందని, అందులో అర్హులందరికీ పంపిణీ చేస్తారన్నారు. అదే విధంగా ఇళ్లు మంజూరు చేయాలని కోరగా.. ఇప్పుడు రెండో విడతలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో టీడీపీ వారు మీ పేర్లతో ఇంటి బిల్లులు తిన్నారు వాటిలో మీరు కూడా ఉన్నారో లేదో తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, బండి నాగభూషణ, బోయపాటి సూరీ, నరేంద్రరెడ్డి, శ్రీరామరెడ్డి, నరసారెడ్డి, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంసీహెచ్ ఆసుపత్రిని శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సందర్శించారు. ఆసుపత్రిలోని ప్రతి గదిని పరిశీలించారు. రూ.12.60 కోట్లతో అత్యాధునిక వసతులతో 50 పడకల మాతాశిశు ఆసుపత్రిని నిర్మించడం జరుగుతోందన్నారు. నాణ్యతలో రాజీపడకుండా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో ప్రతిభ



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసిన వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం

ధర్మవరం అర్బన్: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో ధర్మవరం బాలుర, బాలికల జట్లు ప్రతిభ చాటడం హర్షణీయమని వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోని బాస్కెట్‌బాల్ కోర్టులో క్రీడాకారులను సీఐ సుబ్రహ్మణ్యం, ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి అభినందించారు. సీఐ చేతులమీదుగా క్రీడాకారులకు సర్టిఫికెట్స్, రన్నర్స్ కప్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు చిత్తూరు నగరంలోని పీఈఎస్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో 4వ అండర్-16 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ జరిగిందన్నారు. ధర్మవరం బాలికల జట్టు ఫైనల్స్‌లో చిత్తూరుతో పోరాడి రన్నర్స్‌గా నిలిచిందన్నారు. అలాగే బాలుర జట్టు తృతీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వాయల్పాడు హిదయ్‌తుల్లా, కోచ్ సంజయ్ పాల్గొన్నారు.

ధర్మవరం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎంపిక



ఎంపికైన నూతన కమిటీ సభ్యులు

ధర్మవరం: ధర్మవరం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఎంపిక చేశారు. ధర్మవరం ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షుడిగా కొత్త భాస్కర్‌రెడ్డి, అధ్యక్షుడిగా జానపాటి మోహన్, ప్రధాన కార్యదర్శిగా కొసిన మురళిగౌడ్, కోశాధికారిగా పతకమూరి నాగభూషణం, ఉపాధ్యక్షులుగా రాము, పామాల నాగేంద్ర, ప్రసాద్, సంద్ర రమేష్, గజ్జల రాజా, సహాయ కార్యదర్శులుగా రమేష్, మహేశ్వర్‌రెడ్డి, మజ్జిగ భాస్కర్, ప్రతాప్‌రెడ్డి, భానుప్రసాద్, గంటపార నాగరాజు, ఖాదర్‌బాషా, లీగల్ అడ్వయిజర్‌గా శ్రీశైలం భాస్కర్‌గౌడ్, సలహాదారులుగా బావిశెట్టి, జీవీ నారాయణ, డేగల రవి, కార్యవర్గ సభ్యులుగా జయరామిరెడ్డి, శ్రావణ్‌కుమార్, గ్రంథే శ్రీనివాసులు, శివానాయక్, గోల్డ్ ప్రసాద్, ప్రసాద్‌రెడ్డి, గణేష్, రమణ, రామకృష్ణ, సుంకర మహేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

ఓటు నమోదులో జాగ్రత్తలు తీసుకోండి

ధర్మవరం అర్బన్: ఓటు నమోదు, జాబితా తయారీలో జాగ్రత్తలు పాటించాలని ఆర్డీఓ రమేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు నూతనంగా చేర్చడం తదితర అంశాలపై పారదర్శకత, బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సూచించారు. నియోజకవర్గంలో అందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దృష్టికి తెచ్చిన ఫిర్యాదులను రాతపూర్వకంగా అందించిన వాటిని విచారించి న్యాయం చేస్తామని వెల్లడించారు. తహసీల్దార్ యుగేశ్వరిదేవి పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

ధర్మవరం రూరల్: పట్టణంలోని సాయికృప డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఓటరు నమోదుపై విద్యార్థులకు వ్యవసాయ శాఖ ఏడీ క్రిష్ణయ్య, ఈఓఆర్డీ మమతాదేవి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు.

న్యాయవాదుల బైక్ ర్యాలీ

ధర్మవరం అర్బన్: భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు నుంచి పట్టణ పురవీధుల్లో న్యాయవాదులు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేకమైన ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్థిరాస్తి విషయంలో తగాదాలు ఏర్పడితే పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధిలో నుంచి తప్పించి జిల్లా స్థాయి ట్రిబ్యునల్‌కు అప్పగిస్తారన్నారు. ఈ ట్రిబ్యునల్ నిర్ణయంపై అప్పీలు అధికారం హైకోర్టుకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. న్యాయ నిపుణులతో సంప్రదించకుండా ఏకపక్షంగా రూపొందించిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మహిళకు తీవ్ర గాయాలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురంలో రోడ్డు పక్కన నిలబడి ఉన్న నాగలక్ష్మిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తుంపర్తి గ్రామానికి చెందిన నాగలక్ష్మి కూలి పని ముగించుకుని సాయంత్రం లక్ష్మీచెన్నకేశవపురంలో రోడ్డు పక్కన నిలబడి ఉంది. మోటుమర్ల నుంచి ధర్మవరం పట్టణానికి ద్విచక్ర వాహనంలో వస్తున్న వ్యక్తి నాగలక్ష్మిని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో నాగలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎంపిక



ఎంపికైన నూతన కార్యవర్గ సభ్యులు

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా బుక్కపట్నం వీఆర్ఓ లక్ష్మీనారాయణరెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, అధికారులు నారాయణరెడ్డి, రామజంద్రారెడ్డి సమక్షంలో పుట్టపర్తిలోని జిల్లా సంఘం కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల్లో పని చేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణరెడ్డి, సహ అధ్యక్షుడిగా ఐఅండ్‌పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా రమణ, ట్రెజరర్‌గా నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రకళ, నరసింహులు, చంద్రానాయక్, ప్రభాకర్, సోమశేఖరరెడ్డి, మల్లికార్జున, జాయింట్ సెక్రెటరీలుగా గోపాల్‌రెడ్డి, చంద్ర ప్రసన్న కుమార్, సూర్యనారాయణ, తదితరులను ఎంపిక చేశారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

ఎన్‌పీకుంట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ అచ్చిరెడ్డిగారి నాగిరెడ్డి 30 కుర్చీలు వితరణ చేశారు. హెచ్‌ఎం శిరీషారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం

కొత్తచెరువు: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఎంపీపీ గాయత్రి మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలు మంజూరు చేయగా, సర్పంచ్ రాధ విద్యుత్ సామగ్రిని సమకూర్చడంతో కాలనీలో నూతనంగా బోరు వేశారు. సమృద్ధిగా నీరుపడటంతో మోటారు అమర్చి, నీటి సరఫరా ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంగడి సోమశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ వడ్డె భాస్కర్, నాయకుడు నాగరాజు, డీలర్ శీన, వార్డు మెంబర్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

బుక్ కీపర్‌పై ఫిర్యాదు

తనకల్లు: బ్యాంకులో చెల్లించాల్సిన కంతులను చెల్లించకుండా బుక్ కీపర్ శంకరప్ప తన సొంతానికి వాడుకున్నాడని మండల పరిధిలోని ముత్యాలవారిపల్లికి చెందిన గుంట గంగమ్మ మహిళా సంఘం సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. బ్యాంకుకు చెల్లించాల్సిన రూ.1.25 లక్షలు బ్యాంకులో కట్టకుండా బుక్‌కీపర్ వాడుకున్నట్లు తెలిపారు.





కార్తీక శోభ: ధర్మవరం పట్టణంలోని పెద్దమ్మతల్లి, కదిరి ఖాద్రీశుడి ఆలయాల్లో దీపాల వెలుగులు

చట్టాలపై అవగాహన తప్పనిసరి

తాడిమర్రి: జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా వినియోగదారుల ఫోరం మండల అధ్యక్షుడు నీరుగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వస్తువులు కొన్న వాటికి బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయులు శ్రీరామ్‌నాయక్, నాగరాజు, ఆనందకుమారి పాల్గొన్నారు.

కదిరి అర్బన్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆర్డీఓ సన్నీవంశీక్రిష్ణ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని బ్లూమూన్ డిగ్రీ కళాశాలలో కన్జ్యూమర్స్ అవేర్‌నెస్ సొసైటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు, చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత శివశంకర్, రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య సురేష్‌కుమార్, జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్ర పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఊరేగింపు

బత్తలపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రతిష్ఠించనున్న అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం ట్రాక్టర్‌లో ఊరేగించారు. యువత బాణాసంచా కాలుస్తూ సందడి చేశారు. త్వరలో విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని ఎస్సీ జన సంఘం, మాదిగ దండోరా నాయకులు తెలిపారు. సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇన్‌చార్జ్ రాంప్రసాద్, డివిజన్ దండోరా అధ్యక్షుడు లక్ష్మన్న పాల్గొన్నారు.